## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారిగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:129 | గురువారం డిసెంబర్ 4 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!



పశ్చిమ బెంగాల్ లో ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాలు రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. తొమ్మిదేళ్లుగా సర్వీసులో ఉన్న వారిని ఇప్పుడు తొలగిస్తే.. వారి కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సింగిల్ బెంచ్ రద్దు చేసిన.. ఆ 32వేలమంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయని పేర్కొంది.

32వేల ప్రైమరీ టీచర్ల నియామకాల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ విద్యా మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు. 32వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని పేర్కొంటూ.. పేజి 2లో

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..

## మోదీ కీలక వ్యాఖ్యలు

- పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలని ప్రధాని మోదీ బెంగాల్ బీజేపీ ఎంపీలకు సూచించారు.
- అర్హులైన ఓటర్లను చేర్చడం, అనర్హులను తొలగించడమే SIR ముఖ్య ఉద్దేశమని క్షేత్రస్థాయికి తెలియజేయాలని ఆదేశించారు.
- 2026 అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని, అలాగే విపక్షాల (టీఎంసీ, మమతా బెనర్జీ) ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీలకు హితబోధ చేశారు.
- 2011లో 3గా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 2021కి 65కు పెరిగిందని గుర్తు చేశారు.



ఇంటర్నెట్‌డెస్క్: పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. పేజి 2లో

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



ఇటీవల భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు బహిష్కరించిన సునాలీ ఖాతున్ అనే మహిళ ను తిరిగి దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. గర్భిణిగా ఉన్న ఓ మహిళ విషయంలో మానవత్వాన్ని చూపాలని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో ఈ చర్యలు తీసుకుంది. అసలేమయ్యిందంటే? బంగ్లాదేశ్‌కు చెందిన వారిని తిరిగి స్వదేశానికి పంపించే క్రమంలో.. భారత పౌరసత్వానికి సంబంధించి సరైన పత్రాలు లేవనే కారణంతో ఈ ఏడాది ప్రారంభంలో దిల్లీకి చెందిన సునాలీ ఖాతున్ అనే గర్భిణిని, ఆమె ఎనిమిదేళ్ల కుమారుడు సబీర్ సహా ఆరుగురిని అధికారులు దేశం నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఆమె భారత పౌరురాలేనని.. గతంలో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో వారి జనన ధ్రువీకరణ పత్రాలు కాలిపోయాయని భారతీయ పౌరుడైన ఆమె తండ్రి కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. పేజి 2లో

## రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం



2 లో

- ‘బ్లూ అండ్ గ్రీన్’ అమరావతి నిర్మాణం
- జనవరి నెలాఖరు నుంచి బ్యూటిఫికేషన్ పనులు
- ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం భూమి సేకరిస్తాం
- రైతుల సమస్యల పరిష్కారానికి సీఆర్డీఏలో ప్రత్యేక సెల్

## ‘స్థానిక’ ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి



2 లో

# అభివృద్ధిలో హుస్నాబాదును తీర్చిదిద్దుతాం

## 262 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జన సముద్రం న్యూస్, కోహెడ
డిసెంబర్ 3: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంను అన్ని రంగాల్లో ముందుండేలా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ల లో హైదరాబాద్ నుండి హుస్నాబాద్ చేరుకోగానే మంత్రులు స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్రమంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, విజయరమనారావు, సంజయ్, నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, ఠాకూర్, మాజీ రాజ్యసభ ఎంపీ. వి.హనుమంతరావు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేలు, పేజి 2లో




# గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

అమరావతి: పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. తమ ప్రాంత అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్దామని పవన్ దిశానిర్దేశం చేశారు. జనసేన కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయిలో ఐదుగురితో కమిటీని నియమించాలని.. గ్రామాభివృద్ధిలో వారు భాగమయ్యేలా చేద్దామన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేటెడ్ పదవులపైనా పవన్ సమీక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జనసేన పొందిన పదవుల వివరాలను పవన్ పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకెళ్లడంతో పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించే దిశగా ప్రయాణిస్తున్నామని చెప్పారు. పేజి 2లో



## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి



దిల్లీ: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం ‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్’ (హిల్ట్) పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పేజి 2లో

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి



2 లో

## భీమారం మండల వ్యాప్తంగా 15 నామినేషన్లు దాఖలు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీమారం మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాలుగు నామినేషన్ కేంద్రాలలో 15 సర్పంచ్ నామినేషన్లు దాఖలు అయినట్టు, భీమారం మండల వ్యాప్తంగా ఐదు వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలియజేశారు

## ఆపరేషన్ కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసిన మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03**
మల్కాజిగిరి 139 డివిజన్ ఈస్ట్ ఆనంద్ బాగ్ నివాసముంటున్నటువంటి నయీమ్ ఖాన్ గత కొన్ని రోజుల నుండి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నడు ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కి, మైనంపల్లి హనుమంతరావు జాలి హృదయంతో హాస్పటల్ సర్జరీకి అక్షరాల రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేశ్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను గౌతమ్ నగర్ 141 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ 137 ప్రెసిడెంట్ యూసుఫ్ మైనార్టీ సీనియర్ నాయకులు ఫరీద్ మబ్బు ఫారుక్ గఫూర్ బషీర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# అభివృద్ధిలో హుస్నాబాదును తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి
పార్టీ ముఖ్య నేతలు ఆయనకు పుష్పగుచ్చములు అందించి స్వాగతం పలికారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి బుధవారం నాటితో రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టడానికి విచ్చేశారువిచ్చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,హుస్నాబాద్ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని ,సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి పునాదులు వేసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారని కితాబుని ఇచ్చారు.అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని కరీంనగర్ వేదికగా సోనియమ్మ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని అన్నారు. అరవై ఏళ్ల కల నెరవేర్చిన సోనియమ్మను కలిసి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానం అందించి ఇక్కడికి వచ్చాని వివరించారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రధాని మోడీని కలిసి గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించి వచ్చాని పేర్కొన్నారు. డిసెంబర్ 3 కు ఒక ప్రత్యేకత ఉందని,మీ ఓటును ఆయుధంగా మార్చి దుర్మార్గ పాలనను అంతమొందించి ప్రజా పాలనను తీసుకొచ్చిన రోజు ఇదేని, తెలంగాణ కోసం శ్రీకాంత చారి అమరుడైన రోజు ఇదేని స్పష్టం చేశారు.శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. రెండున్నరేళ్లు పూర్తి చేసుకునే లోగా మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.బీఆరెస్ పాలనలో లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేసిన ఘనత తమదేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 1 లక్ష 4 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేశామని వెల్లడించారు.రూ. 8 వేల కోట్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం ఖర్చు





చేశామని వివరించారు.ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని తెలిపారు.లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించామని వివరించారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు.దాదాపు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత తమదేనన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు హుస్నాబాద్ కు సాగునీరు అందించే గండిపెల్లి, గౌరెల్లి ప్రాజక్టులను పూర్తి చేయలేదని ,గత పాలకులు ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్ గా హుస్నాబాద్ ను ఉపయోగించుకున్నారని విమర్శించారుగజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లను అభివృద్ధి చేసుకున్నారు కానీ హుస్నాబాద్ ను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గత పాలకుల్లా తాము హుస్నాబాద్ ను నిర్లక్ష్యం చేయమని హామీ ఇచ్చారు.ఎన్ని నిధులైనా ఖర్చు చేసి హుస్నాబాద్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.గత పదేళ్లలో బీఆరెస్ పేదలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని,పదేళ్లు ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ,పదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని ఇవి మన గ్రామాల్లో వెలుగులు నింపే ఎన్నికలు అని పేర్కొన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో మంచివాళ్లని ఎన్నుకోండి అని అంటూ ప్రజలకు సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసి అభివృద్ధి గ్రామాలను అభివృద్ధి చేసే వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలని తెలుపనిచ్చారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 44.12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి శంకుస్థాపన చేశారు.58.91 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో హుస్నాబాద్ టూ అక్కన్నపేట వరకు 4 లేన్ హమ్ రోడ్డుకు శంకుస్థాపన గావించారు. 20 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ మున్సిపాలిటీ పలు అభివృధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు.45.15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏ టి సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కు శంకుస్థాపన గావించారు.8.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి శంకుస్థాపన చేసారు.86 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాజీవ్ రహదారి నుండి కొత్తపల్లి , హుస్నాబాద్ వరకు 4 లేన్ రోడ్డుకు శంకుస్థాపన చేసారు.హుస్నాబాద్ నుండి హైదరాబాద్ కి ఎక్స్ ప్రెస్ బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు .ప్లాస్టిక్ మేనేజ్మెంట్ వెహికిల్ ను ప్రారంభించారు.70 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేశారు.అనంతరం హుస్నాబాద్ అక్కన్నపేట రోడ్డులో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.బహిరంగ సభ కు భారీగా ప్రజలు చేరుకున్నారు.జనసందోహమైన హుస్నాబాద్ పట్టణం

## వివేకా హత్య కేసు.. సునీత పిటిషన్‌పై ఈనెల 10న తీర్పు

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆయన కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానంలో విచారణ జరిగింది. లోతైన దర్యాప్తు జరపకపోతే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని సునీత తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. ఇదే కేసులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ వేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. దర్యాప్తు కొనసాగితే సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయని సునీత అభిప్రాయపడ్డారు. దర్యాప్తు కొనసాగించే అవకాశం లేదని నిందితుల తరఫు లాయర్లు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 10న తీర్పును వెల్లడించనుంది.

## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు.

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. “విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టను”అని జగ్గారెడ్డి అన్నారు.

## ‘స్థానిక’ ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు.

## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!

మొదటి పేజీ తరువాయి
టీచర్లకు, ప్రాథమిక విద్యా మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏమిటీ కేసు?

2014 ఉపాధ్యాయ అర్హత పరీక్ష తర్వాత నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ 2023లో 32వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. ఆ స్థానాలకు మూడు నెలల్లోపు కొత్త నియామక ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును విచారించిన జస్టిస్ సుబ్రతా, జస్టిస్ సుప్రతిమ్ భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వుపై స్టే విధించింది. కొత్త నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి రాష్ట్రానికి ఆరు నెలల అనుమతి ఇచ్చింది.

ఈ స్టేకు వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కేసు తుది విచారణ కోసం హైకోర్టుకు తిరిగి పంపింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆ టీచర్ల నియామకాలు చెల్లుతాయని తీర్పునిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలువడిన ఈ తీర్పు.. విద్యా రంగంలో అవినీతి కుంభకోణాలపై విమర్శలను ఎదుర్కొన్న అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు కొంతమేరకు ఉపశమనం కలిగించింది.

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి
దీనిపై దర్యాప్తు చేసిన హైకోర్టు బంగ్లాదేశ్‌కు పంపించివేసిన ఆరుగురిని తిరిగి తీసుకురావాలని, వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి పూర్తి అవకాశం ఇవ్వాలని సెప్టెంబర్ 26న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**అది డెత్ వారెంటే: సోనియాగాంధీ తీవ్ర వ్యాఖ్యలు**

వాటిని సవాలు చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటువంటి కేసుల్లో సాంకేతిక అంశాలు కాకుండా మానవత్వంతో చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సునాలీ తండ్రి భారతీయుడు అయినప్పుడు సునాలీ, ఆమె కుమారుడు కూడా భారతీయులే అవుతారని ధర్మాసనం పేర్కొంది. ఆమె బహిష్కరణ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించింది. సునాలీ ఖాతున్‌కు అత్యవసర వైద్యసహాయం అవసరం ఉన్నందున మొదట ఆమెను, ఆమె కుమారుడిని భారత్‌కు తీసుకురావాలని ఇటీవల కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో సునాలీ ఖాతున్‌ను దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం ఇచ్చిన హామీని నమోదు చేస్తూ.. ప్రసవానికి సంబంధించిన అన్ని వైద్య సదుపాయాలను ఉచితంగా అందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆమెతో పాటు బహిష్కరించిన మరో నలుగురు వ్యక్తులను కూడా విచారించాలని.. వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వాలని సూచించింది.

## గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

మొదటి పేజీ తరువాయి
పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలని పవన్ స్పష్టం చేశారు. ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలని నిర్ణయించారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలన్నారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలని చెప్పారు. 11మంది సభ్యులు ఉండే కమిటీలో ముగ్గురు వీర మహిళలకు స్థానం కల్పించాలని పవన్ నిర్దేశించారు.

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..

మొదటి పేజీ తరువాయి
ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ (%ూవీ వీశీఎఱ%) సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

‘సర్’ నిర్వహణకు ఈసీ కారణాలు సాకులే

ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ ‘భాజపా కమిషన్’గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. “మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది” అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్ఐఆర్‌ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

# రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం

మొదటి పేజీ తరువాయి
అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, మ్యూజికల్ ఫౌంటెయిన్స్, స్నో వరల్డ్.. ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ (పచ్చదనం, నీలం) ఉండేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

రాజధానిలో జరుగుతున్న నిర్మాణాలు, రోడ్ల పనులతో పాటే పచ్చదనం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 217 చదరపు కిలోమీటర్ల మాస్టర్ ప్లాన్‌లో బ్లూ అండ్ గ్రీన్ కు 30 శాతం కేటాయించామన్నారు. ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో 34 ట్రంక్ రోడ్లకు ఇరువైపులా 640 కిలోమీటర్ల మేర, అలాగే సెంట్రల్ డివైడర్ ల మీద 450 కిలోమీటర్ల మేర బ్యుటిఫికేషన్ పనులు చేపడతామన్నారు.

పార్కులు, అమ్యూజ్‌మెంట్ ఏర్పాట్లు

శాకమూరులో 190 ఎకరాల్లో, మల్కాపురం వద్ద 21 ఎకరాల్లో పబ్లిక్ రిక్రియేషన్ పార్కులు, కురగల్లు వద్ద 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లలో బోటింగ్ డెక్, మ్యూజికల్ ఫౌంటెయిన్, అడ్వెంచర్ పార్కులో స్నో వరల్డ్ వంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, భూసేకరణ

రాజధానికి భూములిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్ ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా ఇంకా కొద్ది మందికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం 900 కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

# కోతులనడుమ లో మార్పు కోరుతూ సర్పంచ్ పదవికి ఎర్రోల్ల రాజబాబు

ఎల్కతుర్తి డిసెంబర్ 3 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా, కోతులనడుమ లో సర్పంచ్ పదవికి యువకుడైన ఎర్రొల్ల రాజబాబు పోటీ చేస్తున్నారు, ఈయన గ్రామంలో మార్పు మరియు అభివృద్ధిని ఆశిస్తున్న ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఎర్రోల్ల రాజ బాబు 46 ఏళ్ల, ఈయన గ్రామంలోనే పుట్టి పెరిగారు మరియు విలేకరీగా, సామాజిక కార్యకర్తగా ,గ్రామానికి సేవలు అందిస్తున్నారు. ప్రధాన నినాదం: పారదర్శక పాలన, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఎర్రోల్ల రాజబాబు తన ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించారు పారదర్శకత మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి.

గ్రామంలోని ప్రధాన సమస్య అయిన బిసి కాలనీలో (మినరల్ వాటర్) తాగునీటి కొరతను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్యక్రమాలను



పటిష్టం చేయడం.

గ్రామంలోని పాఠశాలల ప్రమాణాలను మెరుగుపరచడం మరియు నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడం.

గ్రామంలోని అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడం. మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మరియు వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించడం ద్వారా మహిళా సాధికారతకు కృషి చేస్తానని ఎర్రోల్ల రాజబాబు హామీ ఇచ్చారు.ప్రజల మద్దతు మరియు స్పందన ఎర్రోల్ల రాజబాబు యొక్క నిరాడంబరమైన ప్రచారం మరియు నిర్దిష్ట ప్రణాళికలు గ్రామ ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. గ్రామంలోని పెద్దలు మరియు యువకులు కూడా ఈయనకు మద్దతు తెలుపుతున్నారు. "గతంలో మాకు చాలా హామీలు దక్కాయి, కానీ పనులు కాలేదు. ఎర్రోల్ల రాజ బాబు మాట్లాడే తీరు మరియు ఆయన యొక్క ప్రణాళికలు నిజాయితీగా అనిపిస్తున్నాయి,అని స్థానికుడు మందమల్లికార్జున్ అన్నారు.ఎర్రోళ్ల రాజ బాబు మాట్లాడుతూ, నేను సర్పంచ్‌గా ఎన్నికైతే, కేవలం అధికారిగా కాకుండా, ప్రజల సేవకుడిగా పనిచేస్తాను. గ్రామాభివృద్ధికి వచ్చే ప్రతి పైసాను పారదర్శకంగా ఉపయోగిస్తాను మరియు ప్రతి గ్రామీణుడికి సమాధానం చెప్పే బాధ్యత నాది అని అన్నారు.

కోతులనడుమ లో రానున్న ఎన్నికల ఫలితం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే, వేచి చూడాలి. అయితే, ఏర్రొల్ల రాజబాబు ప్రచారం మరియు ఆయనకు లభిస్తున్న ఆదరణ బట్టి, ఈ సారి ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి.

# అందరూ ధైవభక్తి తో మెలగాలి

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి. అంతిరింతుర శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, ఎర్రబిక్య తండా.ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఆంజనేయ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము హాజరై, ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు.అందరూ భక్తి మార్గంలో నడవాలని.కోరారు అనంతరం ఆంజనేయ స్వాములు ఇరుముడితో మద్దిమడుగు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్వాములు చెన్నకేశవులు, కొండల్, గణేష్ కిషన్ రమేష్ హనుమంతు, మోత్య, వినోద్, రమేష్, నంగ్రియా తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్ పూర్వవైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.03)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు బుధవారం నాడు 208 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# మూడో విడత ఎన్నికల నామినేషన్ల రంగం సిద్ధం

-ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 3: (కోహెడ ప్రసాదరావు)

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025 ప్రక్రియలో భాగంగా మూడో విడతగా జరిగే ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కె హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లాకోహెడ మండలంలోని సముద్రాల, బస్వాపూర్ క్లస్టర్ లో మూడవ విడత గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు.

సముద్రాల క్లస్టర్ లో సముద్రాల, చెంచేల్ చెర్వు పల్లి, మైసంపల్లి గ్రామాలు బస్వాపూర్ క్లస్టర్ లో బస్వాపూర్, నాగసముద్రల, పోరెడ్డిపల్లి, బత్తులవానిపల్లి, ఆరెపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి



వరకు మూడు రోజులపాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ ప్రక్రియ స్వీకరించాలని తెలిపారు. క్లస్టర్ లో అర్ ఓ, ఏఅర్ఓ లు ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్

తెలిపారు.జిల్లాలో రెండు విడతల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేశాం. ఈ రోజు నుండి మూడవ విడతలో 9 మండలాలు అక్కన్న పెట, హుస్నాబాద్, కోహెడ, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో 163 గ్రామపంచాయతీలకు, 1432 వార్డులకు, 48 క్లస్టర్ లలో డిసెంబర్ 3 నుండి 05 వ తేదీ

అందజేయాలని తెలిపారు. నామిని అభ్యర్థులు తాకిడి ఎక్కువ ఉన్నట్లయితే రెండు కౌంటర్ లు పెట్టి నామినేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల దూరంలో మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని చుట్టూ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను

# దామెర కాంగ్రెస్ మాజీ గ్రామ అధ్యక్షుడు సాతూరి ప్రభాకర్ బీజేపీలో చేరిక

ఎల్కతుర్తి డిసెంబర్ 03 (జనసముద్రం)





ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గ్రామ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది దామెర గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాతూరి ప్రభాకర్ కేంద్ర అధికార పార్టీ బిజెపిలో చేరడం ద్వారా స్థానిక రాజకీయాల్లో చర్చ నియాంశంగా మారింది. బిజెపి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి సాతూరి ప్రభాకర్ ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి బిజెపి చేస్తున్న కృషి కేంద్రం తీసుకుంటున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు ఆకట్టుకోవడం వల్లే పార్టీలో చేరానని ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపడేందుకు సాతూరి ప్రభాకర్ చేరిక కీలకంగా మారుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. దామెర గ్రామంలో బిజెపి శక్తి విస్తరణకు ఇది పెద్ద సంఘటనగా నాయకులు భావిస్తున్నారు. ఈ కార్య క్రమంలో దామెర శక్తి కేంద్ర ఇన్చార్జి ఠాకూర్ శ్యామ్ సింగ్, మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు అంబీర్ శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇండ్లు , పెన్షన్స్ వచ్చే విధంగా కృషి చేస్తా : మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ

మేడ్చల్ మల్కాజిగిరి, 03 డిసెంబర్: జనసముద్రం న్యూస్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడుమెట్టు అంబేద్కర్ భావన్ లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ హాజరై వారు మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సహకారంతో 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎలావేళ అండగా ఉంటుంది అని గతంలో లక్ష మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించాను అని ఇప్పుడు దివ్యాంగులకు ఇండ్లు పెన్షన్స్ వచ్చే విధంగా కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. మానవతా అసరా ట్రస్ట్ డైరెక్టర్ సిలుముల క్రిష్ణ మాట్లాడుతూ పేదల కోసం దివ్యాంగుల కోసం, వృద్ధుల కోసం అండగా ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినందుకు వాళ్ళ సహాయక సహకారాలు అందించినందుకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో



మానవతా ఆసరా ట్రస్ట్ కార్యదర్శి ఎం. దుర్గేష్ సహాయక కార్యదర్శి పి. విష్ణు, సభ్యులు బి. స్వామి సూరంపల్లి, అంజయ్య, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి. శ్రీనివాస్, బి ఎస్ పి పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ గౌతమ్ రాజ్, గంధం యల్లం, రైల్వే నర్సింహా, టి డి పి నాయకులు బత్తిని నర్సింహా గౌడ్, వి ఎచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఎన్. శాంతా బాయి, సీత, మహాలక్ష్మి ,శాంతి కుమారి, బి.లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన మానవత ఆసరా ట్రస్ట్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03

మల్కాజిగిరి నేరెడ్మేట్ అంబేద్కర్ భావన్లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ పాల్గొన్నారు మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సహకారంతో 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. అంతకు ముందు సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎల్లావేళల అండగా ఉంటుంది గతంలో లక్ష మందికి ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు ఇప్పించాను ఇప్పుడు దివ్యాంగులకు ఇండ్లు పెన్షన్స్ వచ్చే విధంగా కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. మానవతా అసరా ట్రస్ట్ డైరెక్టర్ సిలుముల క్రిష్ణ మాట్లాడుతూ పేదల కోసం దివ్యాంగుల కోసం వృద్ధుల కోసం అండగా ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినందుకు వాళ్ళ సహాయక సహకారాలు అందించినందుకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా ఆసరా ట్రస్ట్ కార్యదర్శి ఎం. దుర్గేష్ సహాయక కార్యదర్శి పి. విష్ణు సభ్యులు బి. స్వామి సూరంపల్లి. అంజయ్య అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి. శ్రీనివాస్ బి ఎస్ పి పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ గౌతమ్ రాజ్ గంధం.యల్లం రైల్వే నర్సింహా టి డి పి నాయకులు బత్తిని. నర్సింహా గౌడ్ వి ఎచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఎన్. శాంతా బాయి సీత మహాలక్ష్మి శాంతి కుమారి బి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## 53 లక్షల పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్

మున్సిపల్ కమిషనర్ స్పందన

మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల డిసెంబర్ 03 జన సముద్రం జిల్లా ప్రతినిధి





జగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఈఆనంద్,బాలేశంకర్, వార్డు మాజీ కౌన్సిలర్ లు పంబల రాము, మేకపద్మావతి పవన్,మ్యకల పవన్, దుమాల రాజ్ కుమార్, పెద్దింటి రాజు,ఏ ఈ అనిల్, లక్ష్మీ,టీపీబో శ్రీకర్, మాజీ కౌన్సిలర్ లు,వార్డునాయకులు,మహిళలు,యువకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలి,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ (ఐఏఎస్),**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 3, 2025: తెలంగాణ





రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్(ఐఏఎస్) అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని బూదకుర్ద్, చాకేపల్లి గ్రామాలకు బూదకుర్ద్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంతకు ముందు బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3 మహబూబాబాద్ జిల్లా





అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల గిరిజన భవన్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, దివ్యాంగులు మరియు వారి సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన సీనియర్ న్యాయవాది మరియు మధ్యవర్తి చెన్న మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం భారత రాజ్యాంగం మరియు చట్టాలు కల్పించిన రక్షణలు, సహాయ సేవలు, హక్కులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వంటి విభాగాలపై సమగ్రంగా వివరించారు. సమాజంలో దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు ఉంటుందని, ఉచిత న్యాయ సహాయానికి అర్హులైనవారు నిరభ్యంతరంగా సంస్థను సంప్రదించవచ్చు వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షేమాధికారి సబిత మరియు మహిళా శిశుసంక్షేమాధికారి శిరీష మొదలైన వారు మాట్లాడుతూ దివ్యాంగులకు గల చట్టాలు గురించి వారికి ప్రభుత్వం తరపున అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరించారు, వారి సంక్షేమానికి జిల్లా పరిపాలన తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు మరియు వారి నాయకులు పాల్గొని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి,

**• మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్(ఐఏఎస్),**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 3, 2025: తెలంగాణ





రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి,,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు, వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు,,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 3:



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (వర్కింగ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (వర్కింగ్) నాయకులు అందజేశారు, ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, కుర్ర రవీందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరిపురం మధుకర్, మంచిర్యాల జిల్లా నాయకులు మెరుగు సతీష్, కూనారపు రవి, గుడికందుల రాంబాబు, కుర్రె శ్రీకర్, పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గోలి సంతోష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.03)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ పట్టణ గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు భువనగిరి ఎమెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి అక్బర్,హెూలియో దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల డిసెంబర్ 03 జన సముద్రం జిల్లా ప్రతినిధి





జగిత్యాల పట్టణ రాయల్ ఫంక్షన్ హాల్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 126 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,డిఈ ఆనంద్,తాజా మాజీ కౌన్సిలర్ లు నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3 రాజన్న సిరిసిల్ల జిల్లా
రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య




గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు మధ్యాహ్న భోజనం మెనూ పై ఆరా తీశారు
కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవం

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, డిసెంబర్ 03:



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన పెరిక కుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో వెంకటాపురం వాసి పల్నాటి నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సంఘ బలోపేతం, పేద పెరిక కుటుంబాల సమస్యల పరిష్కారానికి నాగేశ్వరరావు చేసిన కృషిని గుర్తించిన మండలాల అధ్యక్షులు, ప్రతినిధులు ఆయన పేరును ఒకే మాటగా ఆమోదించారు. భారీగా సభ్యులు పాల్గొన్న ఈ సమావేశం పెరికల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఎన్నిక అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ విజయం నాదొక్కటిది కాదు. ప్రతి పెరిక బంధువు నమ్మకానికి ఇది ప్రతీక. విద్య, ఉపాధి అవకాశాల పెంపు, పేదవారికి అండ, ప్రభుత్వ రాయితీల సాధన ఇవన్నీ నా ప్రధాన కర్తవ్యాలు. సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది, అని తెలిపారు. నూతన అధ్యక్షుడిని జిల్లాలోని సీనియర్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, మహిళా నాయకులు అభినందించారు. ఆయన నేతృత్వంలో సంఘం మరింత బలపడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చిక్కుల వెంకటేశం కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



పద్మశాలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశం గారు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో నరాల వెంకటస్వామి ఉడుత సత్యనారాయణ మచ్చ నరసింహ చిక్కుల వెంకటేశం మచ్చ పాండు ఉడుత నరేష్ చిక్కుల పాండు మచ్చ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు,

**•మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 3, 2025:



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు , పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని, దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 11వ తేదీ (పోలింగ్ రోజు), బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలకు ఈ నెల 13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 14వ తేదీ (పోలింగ్ రోజు), భీమారం, జైపూర్, చెన్నూరు, కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల 16వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 17వ తేదీ (పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పై పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

# దివ్యాంగులు ఈ సమాజానికి స్పూర్తి ప్రదాతలు::

**•అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్.03



మహబూబాబాద్, జిల్లాలో
దివ్యాంగులు ఈ సమాజానికి స్పూర్తి ప్రదాతలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.
బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఈ సమాజానికి స్పూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు.
తదనంతరం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో లు, సిడిపిఓ సూపర్వైజర్లు, దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, మరియు సిబ్బంది బి. రాజు, ఎం. హరీష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరం నుండి సాయిబాబా దత్తాత్రేయ స్వామివార్ల ఊరేగింపు రథయాత్ర

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్
నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి



పత్రికా ప్రకటన స్థానిక సాయిబాబా మందిరం నందు అంగరంగ వైభవంగా ఆలయ పూజారి శంకరాచార్య శర్మ గారి ఆధ్వర్యంలో దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం రేపు దత్త జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు సాయిబాబా మందిరం నుండి సాయిబాబా దత్తాత్రేయ స్వామి వార్ల ఊరేగింపు రదయాత్ర బిక్షాటన కార్యక్రమం నగరపురవీధులలో భక్తులచే ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా చెక్కభజన కళాకారులు చేసిన భజన వివిధ దేవతామూర్తుల రూపాలతో ఇచ్చిన ప్రదర్శన భక్తుల్ని విశేషంగా ఆకర్షించినాయి ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు త్రిపురమళ్ళ అంజయ్య ఓరుగంటి నాగేశ్వరావు మాట్లాడుతూ రేపు దత్త జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు సాయిబాబా దత్తాత్రేయ మూలమూర్తులకు పంచామృతాలచే స్వయంగా భక్తుల స్వహస్తాలచే అభిషేకం జరుగుతుందని తదుపరి విశేష పూజ అనంతరం అన్నమయ్య భజన మండలి వారిచే సాయి నామ సంకీర్తన మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్నప్రసాద వితరణ తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మహిళా భక్తులచే పూల పూజా జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గజ్జి ప్రభాకర్ , ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, కుక్కడపు రామ్మోహన్రావు , జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము , కొత్త శ్రీనివాసరావు,గుండా రమేష్ బాబు,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మైలవరపు నాగేశ్వరరావు, దయాకర్, ఉపేందర్, అనంతరాములు,నాని,గణేష్ , స్వామి, సీతారామయ్య,నాగలక్ష్మి రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి , కామేశ్వరమ్మ , సీత , లత ,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినీ బరి మెజారిటీతో గెలిపించాలి.....

**•ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3



మహబూబాబాద్ మండలం వి ఎస్ లక్ష్మీపురం,బ్రాహ్మణపల్లి, కొమ్ము గూడెం గ్రామపంచాయతీ సర్పంచుల ప్రచారం లో భాగంగా ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ బ్రాహ్మణ పల్లి గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా ,అనేక రకమైన దందాలు , అమాయక గ్రామ ప్రజల నుండి పథకాల పేరిట డబ్బులు కూడా దోసుకున్నారు.కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చాక నేరుగా ప్రజల వద్దకే పాలన వస్తుంది కావున రేవంత్ సర్కార్ ఏర్పడినప్పటి నుండి అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వాటితో పాటు పేదలకు కడుపునిండా తినడానికి సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చి మన పేదల కడుపును నింపారు కావున గ్రామ ప్రజలకు వేసుకుంటున్న ప్రజలకు అందుబాటులో ఉండే మన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను బరి మెజారిటీతో గెలిపించాలని వారితో మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని గ్రామానికి కావాల్సిన నిధులు ఇస్తానని మన ప్రజా ప్రభుత్వానికి గ్రామ ప్రజలు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మహబూబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకండి రాంరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు ,గ్రామ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# వికలాంగ అనాధ చిన్నారులకు అల్టిట్యూడ్ విద్యార్థుల సహాయం

స్వచ్ఛందంగా 15,216 సహాయం



ఎల్కతుర్తి, డిసెంబర్ 03(జనసముద్రం)
వికలాంగ అనాథ చిన్నారుల అభ్యున్నత కోసం సేవలు అందిస్తున్న ఎస్ఆర్ఎస్ బ్లైండ్ అండ్ డెఫ్ ఖమ్మం సంస్థకు సెయింట్ థామస్ అల్టిట్యూడ్ విద్యార్థులు మానవ దృక్పథంతో 15,216 ఆర్థిక సహాయం అందించారు.
స్వచ్ఛంద సేవాస్ఫూర్తితో ముందుకు వచ్చిన విద్యార్థులు తమలోని మానవతా విలువలను ప్రతిబింబిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థులకు ఆటపాటలతో పాటు సేవాభావాన్ని పెంపొందించడం మా ప్రధాన బాధ్యత. అల్టిట్యూడ్ విద్యార్థులు ఎల్లప్పుడూ అద్భుతాలు సాధించడంలో ముందుంటారు. ఈరోజు చేసిన సేవా కార్యక్రమం మా పాఠశాలకు గర్వకారణం అని పేర్కొన్నారు.ఎస్ఆర్ఎస్ సంస్థకు విద్యార్థులు అందించిన సహాయంపై ఎల్కతుర్తి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారి సేవాభావాన్ని అభి నందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, హెడ్మాస్టర్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, ఆశా బేగం, సురేష్, గీత, శ్రావణి, స్వప్న, శ్వేత, అనుష, మమత, కవిత, కావ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ నూతన ధ్వజస్తంభ ఊరేగింపు పాల్గొన్న

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:బిబి





భువనగిరి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ నూతన ధ్వజస్తంభ ఏర్పాటుకు ధ్వజస్తంభ దాతలు చెన్నస్వాతి మహేష్ సహకారంతో శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈరోజు ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజుగారి, ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో నూతన ధ్వజస్తంభం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి పట్టణ ప్రముఖులు చల్ల గురుకుల రవిబాబు, పోలా శ్రీనివాస్ గుప్తా, బచ్చు నరేందర్ గుప్తా , వచ్చు శ్రీనివాస్ గుప్తా , ఆలయ కమిటీ సభ్యులు, సోమ రవీందర్ రెడ్డి, కావ్య స్వాతి, బచ్చు రాజు,సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి, ఆలయ పూజారి కప్పగంతుల ప్రవీణ్ శర్మ, కాలేరు లక్ష్మణరావు,నేమూరి అశోక్ గౌడ్, గ్యాస్ చిన్న , డాకూరి ప్రకాష్, గంగరాజు సతీష్, కాలియా నాగరాజ్, ఇందిరా రెడ్డి, దర్గా ఈ దేవేందర్, ముహూర్తం రవి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొలుగు లక్ష్మయ్య నీ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి..

**భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని కలిసి నందనం గ్రామంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితి గురించి వివరించిన స్థానిక నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నందనం గ్రామానికి చెందిన మొలుగు లక్ష్మయ్య నీ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేట్ కృష రెడ్డి నీ మరియు నందనం గ్రామ శాఖ నీ ఆదేశించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈ రోజు నుండి మోలుగు లక్ష్మయ్య కి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు నందనం గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాం
భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మరియు నందనం గ్రామ శాఖ కొండాపురం చంద్రమౌళి తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ హూ ఎంపికైన మానుకోట క్రీడాకారులు

- దార హృషి కేష్ జై, రేసు తనయ్
- వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3**
**మహబూబాబాద్ జిల్లా**
ఇటీవల వరంగల్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో మానుకోట పట్టణానికి చెందిన హృషి కేష్ జై,,తనయ్ లు ఎన్నికైనట్లు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా డిసెంబర్ ఈ నెలలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు వీరు మానుకోట పట్టణానికి చెందిన ఇద్దరు ఆడుతున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికైన వారిని బి



అజయ్ సారధి రెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రానున్న ఐపీఎల్ రంజి జాతీయస్థాయికి వీరు ఇద్దరు ఎదగాలని మానుకోట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు ఈ సందర్భంగా



మానుకోట క్రీడలకు పుట్టినిల్లు అన్ని వందలాదిమంది ఈ ప్రాంతం నుండి భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు

ఈ సందర్భంగా కోచ్ మెతుకు కుమార్ వీరికి అభినందనలు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన రావి హేమంత్ రెడ్డి చేరిక...



**జనసముద్రం న్యూస్**
భువనగిరి మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి రావి హేమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి రావి హేమంత్ రెడ్డి బిజెపి పార్టీ మండల నాయకుల సమక్షంలో చేరినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కాసాని కోసాని శీను కొత్తపల్లి శేఖర్ సిరిగిరి సురేష్ నువ్వు మల్లేష్ దూసరి సురేష్ కార్యకర్తలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శివ శ్రీ సంతోష్ అయ్యగారు కుటుంబాన్ని పరామర్శించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్

## పలువురు రాజకీయ నాయకులు



**ఎల్కతుర్తి డిసెంబర్ 03 (జనసముద్రం)**
ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం (దగ్గువారిపల్లి) గ్రామంలో శివ శ్రీ సిద్ధాంతి సంతోష్ కుమార్ అయ్యగారు ఇటీవల అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఆయనకు బుధవారం గ్రామంలో నిర్వహించిన ఏకాదశ కర్మ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్, పలువురు రాజకీయ నాయకులు పాత్రికేయ మిత్రులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతోష్ అయ్యగారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో ధైర్యం చెప్పి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు పాత్రికేయ మిత్రులు ప్రార్థించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హేంగే భాస్కర్, ఆర్టీసీ డ్రైవర్ గూడెల్లి రాములు, బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి.-





## ఎస్పీ డా శబరీష్..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3**
**మహబూబాబాద్ జిల్లా లో**
గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ జిల్లా పరిధిలో కంబాలపల్లి గ్రామాన్ని సందర్శించి అనంతరం కురవి లో ఏర్పాటు చేసిన గ్రామ సభాలో పాల్గొన్నారు..

గ్రామాలను సందర్శించి భద్రతా చర్యలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, ఆయా గ్రామాలకు సంబంధిత విపిఓ (విలేజ్ పోలీస్ అధికారి )లతో కలిసి గ్రామ వీధుల్లో తిరిగి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

### సీసీ కెమెరాలు %ఢ% భద్రతా చర్యల పరిశీలన

జిల్లా ఎస్పీ ముందుగా గ్రామంలోని కీలకచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్థితి, కవరేజ్ ఏరియా తదితర విషయాలను వివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు ఎన్నికల సమయంలో గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా పెట్టడానికి ఎంతో ఉపయోగకరమని, పనిలో లేని లేదా డ్యామేజ్ అయిన కెమెరాలను వెంటనే మార్చాలని అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు.
అలాగే గ్రామంలో సెన్సిటివ్, హై సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

### రోడీలు %-% అనుమానితులపై ప్రత్యేక నిఘా

గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారు రౌడీ షీట్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.
ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే స్థానిక రోడీలు, చరిత్రగల వ్యక్తులు, మద్యం మరియు డబ్బు పంపిణీ చేసే అనుమానితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.వారిని నిరంతరం కౌన్సెలింగ్ చేయించి పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. “ఎన్నికలకు ఆటంకం కల్పించే ఎలాంటి ప్రయత్నాలనూ పోలీసు శాఖ సహించదు” అని ఆయన స్పష్టం చేశారు.

### గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ

ఎస్పీ గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమై, స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు.
వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు.
ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, కిరాణా, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం కూడా చట్టపరంగా నేరమని వివరించారు.గ్రామంలో శాంతిని భంగం చేసే ఏవైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.
యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని సూచించారు.ఎన్నికల రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండాప్రత్యేక మొబైల్ పట్రోలింగ్,సీసీ కెమెరాల పర్యవేక్షణ,అదనపు సిబ్బంది నియామకం,24/7 కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు.జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పోలీసుశాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఎస్పీ డా. శబరీష్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తులపల్లి గ్రామపంచాయతీ నందు లయన్స్ క్లబ్ మానుకోట భేరా ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత, సహాయ కంటి వైద్య నిపుణులు అఖిల్ ఆధ్వర్యంలో బత్తులపల్లి గ్రామంలో సుమారు 2000 మంది కి కంటి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్హెచ్ పి డాక్టర్ సరిత, సహాయ నేత్ర వైద్యులు ఆంబోగు అఖిల్, బానోతు లక్ష్మణ్, ఆశ వర్కర్ లు సుజాత, పద్మ, హాస్పిటల్ పిఆర్ఓ సుమంత్,

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.03)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్**
మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలోని బాగ్దాయర వీఎల్ఎన్ గార్డెన్లో మాజీ వార్డు సభ్యులు,నెమరగోముల సన్నిదాన 18వ పడి గురుస్వామి ఆలేటి నర్సింగ్ రావు అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు సివిల్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన తె.ర.వే బాధ్యులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3**
మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన శబరీష్ ని తెలంగాణ రచయితల వేదిక జిల్లా పక్షాన అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ కవులు బాణాల వీరయ్య రేణిగుంట్ల లక్ష్మీకాంతరావు నాలం శ్రీనివాసు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు



రచయితల వేదిక నిర్వహించిన కార్యక్రమాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మంచిర్యాల ఆర్డీవో,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 3:**
భీమారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బుధవారం రోజున మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు సందర్శించారు, మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, నామినేషన్ సమర్పించడానికి వచ్చే అభ్యర్థులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు, వారి వెంట భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ ఉన్నారు



# జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నందయ్య ను సన్మానించిన పాషా



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3**
జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షుడు గజేంగి నందయ్య గారిని పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసానికి వచ్చిన నందయ్యను పాషా కలసి శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన షెడ్యూల్ వివరాలు..!



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 3**

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. తదుపరి ఉదయం 10.30 నిమిషాలకు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. చివరగా మధ్యాహ్నం 1 గంటకు రెంటచింతల మండలంలోని మంచికల్లు గ్రామంలో జరిగే తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## నలమాస నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం : మోర రవి.

**బూర్గంపహాడ్, డిసెంబర్ 3,జనసముద్రం న్యూస్.**

తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు నలమాస నాగన్న నమ్మిన ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఏఐకేఎంకేఎస్ రాష్ట్ర నాయకులు మోర రవి పిలుపునిచ్చారు. బుధవారం బూర్గంపాడు మండలం, సారపాకలో నలమాస నాగన్న సంతాప సభ నైనారపు పెద్దనరసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సంతాపసభను ఉద్దేశించి మోర రవి మాట్లాడుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడు నలమాస నాగన్న కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురయి నవంబర్ 24న అమరుడయ్యాడని, గోదావరి వరద ముంపు బాధితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని 2022 నుండి జరుగుతున్న పోరాటంలో తన వంతు పాత్ర పోషించాడని పేర్కొన్నారు.

వ్యక్తిగత జీవనాన్ని కొనసాగిస్తూనే సుదీర్ఘ కాలము నుండి విప్లవోద్యమంతో కొనసాగాడన్నారు. ఎక్కడ ఉన్నా పోరాట కార్యక్రమాలలో పాల్గొంటూ, గత కొంత కాలం




నుండి తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగ పోరాటాల్లో కొనసాగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు దండి కొమరయ్య, నైనారపు పెద్ద నరసింహారావు,ప్రగతిశీలమహిళాసంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత, జిల్లా నాయకులు బట్ట సూరమ్మ, కంగాల గౌతమి, కంపెర్ల రామక్క,కన్నెబోయిన రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి:-జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల డిసెంబర్ 03 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించకూడదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు.స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు పిఆర్టియుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమానహక్కులుకల్పించిసమాజాభివృద్ధిలోభాగస్వాములు చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లోగెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు.

ఈకార్యక్రమంలోఐఆర్ఈపిలురాజేందర్,రాజబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

**జగిత్యాల డిసెంబర్ 3 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

వైకల్యందేనికైనాఅడ్డు రాదని నిరూపించే ఆదర్శనీయులు దివ్యంగులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12 మంది వృద్ధ దివ్యంగులను హరి అశోక్ కుమార్ సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ర్యాంపులు వారు నడువడానికి కాదు వారికిగౌరవంకోసం నిర్మించాలన్నారు.

వారు సమాజానికి ఒక ఆస్తి అంటూ వారిలో ప్రతిభ ను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలన్నారు. దివ్యంగుల ఆనందం మన ఆనందం గా భావించే రోజు వచ్చినప్పుడే అదే నిజమైన దివ్యంగుల దినోత్సవమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, కోశాధికారి వెల్ముల ప్రక్షాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతి నిధులు పూసాల అశోక్ రావు,ఎం.డి.యాకుబ్,కట్ట గంగాధర్, పబ్బశివానందం,బి. రాజేశ్వర్,ఓజ్జల బుచ్చి రెడ్డి,బొబ్బటికరుణ,రాధ,గంగం జలజ,తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో అనపర్తి జడ్పీహెచ్ఎస్ ఓల్డ్ టౌన్ విద్యార్థుల ప్రతిభా ప్రకాశం



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:03**

రిలయన్స్ ధీరూభాయి అంబానీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో జడ్పిహెచ్ఎస్ అనపర్తి (ఓల్డ్ టౌన్) విద్యార్థులు తమ ప్రతిభతో మెరిపించారు.ఈ పోటీల్లో తమలంపూడి సిరి దేవి (9వ తరగతి), తమలంపూడి శ్రీనివాస రెడ్డి (8వ తరగతి) లు 3వ ప్రైజ్ సాధించి పాఠశాల కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. ప్రత్యేకంగా,ఈ ఇద్దరూ అక్క-తమ్ముడు కావడం గమనార్హం.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. సుజాత విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గదర్శకత్వం అందించిన గైడ్ టీచర్ శ్రీ బంగారు నాయుడుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయ బృందంలోని జి. సత్తిరెడ్డి,జి.పట్టాభి,బి.హరి ప్రసాద్ రావు, బి.వి. పద్మకుమారి,కె.పద్మావతి, ఏ.శ్రీలత,డి.శేషాయమ్మ, కె.సూర్య సతీష్ రాజా,ఎం.సురేష్,ఎం.డి.సఫీర్ అహమ్మద్, వి.వి.సత్యనారాయణమూర్తి, డి.స్రవంతి, కాలేషా, కే.శివశంకర్,ఎన్.ప్రశాంతి, కె. విజయ కుమారి, పి.మణికంఠ కుమార్, టి.ఉమ,ఎం.అనిరుధ్,మాలతి విద్యార్థులను అభినందించారు.ఇక మరింత గర్వంగా,తమలంపూడి సిరి దేవి తిరుపతిలో జరగబోయే రాష్ట్రస్థాయి కౌశల్ విభాగ పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ఆనందాన్ని మరింతగా పెంచింది.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం వైద్య శిబిరం



**(జనసముద్రం)( రాజుపాలెం)**

మండలం కోట నెమలిపురి గ్రామం నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల గురించి వాటి నివారణ గురించి తెలియపరచి వ్యక్తిగత పరిశుభ్రత పరిసర పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత తెలియపరచి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని తెలియపరచి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతయ్య మొదలగు వారు పాల్గొన్నారు

## గుడివాడ బ్యూటీఫికేషన్ కు ప్రత్యేక చర్యలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే...



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.03.**

పట్టణ సుందరీకరణకు జరిగే అభివృద్ధి పనుల్లో... ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి కూటమి ప్రభుత్వంలో గుడివాడలో మార్పు కనిపించేలా అభివృద్ధిపనులతో పాటుగా.... పట్టణ సుందరీకరణ పనులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

గుడివాడలో జరుగుతున్న పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.

నిర్ణీత సమయానికల్లా అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ....

గుడివాడ పట్టణ సుందరీకరణలో భాగంగా అనేక ప్రాంతాల్లో బ్యూటీఫికేషన్ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.

పట్టణంలోని నెహ్రూ చౌక్, రాజ బాపయ్య చౌక్ తో పాటుగాప్రధానకూడళ్లనుఅభివృద్ధి చేస్తున్నామన్నారు. అశుభ్ర వాతావరణంతో ఉండే ఎజికె పాఠశాల వద్ద ఐ లవ్ గుడివాడ నేమ్ బోర్డు మరియు గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న పోస్ట్ ఆఫీస్ రోడ్డులోని ప్రధాన డ్రైన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ డ్రైన్ మరమ్మతులతో భారీ వర్షాలు కురిసిన అవుట్ ఫ్లోకు ఇబ్బంది ఉండదన్నారు. పట్టణ సుందరీకరణకు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు తమ సహకారం అందిస్తూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, ఎం.ఈ ప్రసాద్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉరకలెత్తే యువత పరాన్నజీవులుగా మారకూడదు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 3**

ఉరకలేత్తే యువత పరాన్న జీవులుగా ఎప్పుడూ మారకూడదని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు.

సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాల వీవోలతో గ్రామీణ యువతకు ఉచిత



శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారుతున్న యువత దృక్పథంపై ఆయన మాట్లాడారు.

గ్రామీణ యువతకు కూటమి ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. సీడాప్, డిఆర్డీఏ అందిస్తున్న ఉచిత శిక్షణను అందిపుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడాలని ఆయన కోరారు. ఎంతో కష్టపడి తల్లిదండ్రులు చదివిస్తే.., వారిపై ఆధారపడకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా యువత ముందుకు అడుగులు వేయాలని సూచించారు. మహిళలు, యువత ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేసినప్పుడే ప్రగతి పథంలో ప్రాంతాలన్నీ పరుగులు పెడతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని నిజాయితీగా ఉపాధి అవకాశాలను వైపు యువత పయణిస్తేనే ఏ రంగంలోనైనా యువత విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని.., 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అన్ని రంగాలు శరవేగంగా ఊపందుకుంటున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల డ్వాక్రా వివోలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తు ఆహ్వానం

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03**

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సౌత్ ఇండియన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు జనవరి. 12. 2026 నుండి జనవరి. 23. 2026 జరుగును ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ ఐకాన్ పురస్కారం. స్పోర్ట్స్ ఇండియన్ ఐకాన్ పురస్కారం .యూత్ ఇండియన్ ఐకాన్ పురస్కారం. ఉమెన్ ఇండియన్ ఐకాన్ పురస్కారం.భారత స్ఫూర్తికిరిటీ పురస్కారాం నటరాజ పురస్కారం.

మహానంది పురస్కారాలకు ఆంధ్రప్రదేశ్ .తెలంగాణ. కర్ణాటక .తమిళనాడు. ఒరిస్సా. మహారాష్ట్ర. మరియు పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ జాతీయ న్యాయ సలహాదారులు పూర్వ ఏజిపి కటుకం రాజేంద్రప్రసాద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెటి విష్ణువర్ధన్, కార్య నిర్వహణ కమిటీ ,చైర్మన్ .డాక్టర్ వలబోజు మోహన్ రావు ,కన్వీనర్. పొన్నెకంటి శ్రీనివాసాచారి కోఆర్డినేటర్ డాక్టర్ వేముల తిరుపతి రెడ్డి,ఒక ప్రకటనలో తెలిపారు ఈవెంట్ ఆర్గనైజర్స్. ఈవెంట్ మేనేజర్.

డాన్స్ మాస్టర్లు. యాంకర్లు .సాహిత్యం. రచన. కవులు.కళాకారులు.సంగీతం.నృత్యం. భరతనాట్యం. కూచిపూడి. కోలాటం. చిత్రలేఖనం. శిల్పి. నాటకం. జానపదం. మిమిక్రీ .అవధానం. విద్య .వైద్య .ఇంద్రజాలం. ముఖాభినయం. హరికథ .ఒగ్గు కథ. బుర్రకథ.రంగస్థలం కళాకారులు .వాస్తు. జ్యోతిష్యం. భక్తి. పురోహితం. యోగా. క్రీడా.సామాజిక సేవా. షార్ట్ ఫిలిం. పర్యావరణ పరిరక్షణ. సైన్స్ అండ్ టెక్నాలజీ. డోలక్. హార్మోనియం. భజన కళా .వ్యవసాయం.కరాటే.మ్యాజిక్.టీవీనాటకకళాకారులు. వాయిద్య కళాకారులు. యువజన మహిళా సంఘాలు. ఉపాధ్యాయ. ఉద్యోగ. విద్యార్థులు. గ్రామీణ అభివృద్ధి వివిధ రంగాలలో పనిచేస్తున్న ప్రతిభవంతులైన వారు పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు దరఖాస్తులు పంపించటకు చివరి తేదీ 31 డిసెంబర్ 2026 లోపు పంపించవలెను పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం జనవరి 25 2026 రోజున వరంగల్ లో జరుగును పూర్తి వివరాలకు ఈ కింది ఫోన్ 8639884672

ఇట్లు
పురస్కారాలు నిర్వహణ కమిటీ
వరంగల్

## మోటార్ సైకిళ్ళ దొంగల అరెస్ట్.

### ఎస్సై, సిబ్బందిని ప్రశంసించిన డిఎస్పీ.

**పుల్లల చెరువు,డిసెంబర్ 4 జనసముద్రం న్యూస్.**

ప్రకాశం,పల్నాడు,గుంటూరుజిల్లాలో,తెలంగాణలోని హాలియాలో మోటార్ సైకిళ్లను దొంగిలించిన దొంగలను అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు తెలిపారుమండల కేంద్రమైన పుల్లల చెరువు పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ బుధవారం సందర్శించారు.

స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్పీ నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమోటార్సైకిళ్ళు,ఇళ్లలో దొంగతనాలను నివారించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో నిఘాను ఏర్పాటు చేశామని,ప్రతి ఎస్సైకి టాస్క్ ఇచ్చామని ఆయన తెలిపారు.మార్కాపురండివిజన్ లోని మార్కాపురం,పుల్లల చెరువు,ఎర్రగొండపాలెం,పెద్దారవీడు,మార్కాపురంరూరల్ ,పల్నాడుజిల్లాలోనికారంపూడి,గుంటూరుటౌన్,తెలంగాన రాష్ట్రం లోని హాలియాలో 11 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు,వీటివిలువ10లక్షలరూపాయలనిఆయనతెలిపారు.

వినుకొండ మండలం గణేశుపాలెం కు చెందిన చొప్పవరపు వేణు,సన్నీ అను వారు ఆకతాయిలు, జులాయిలుగా తిరుగుతూ ఎక్కడైనా హ్యాండిల్ వేసుకున్న మోటార్ బైకుల ను టార్గెట్ గా చేసుకొని పదకొండు మోటార్ బైక్ లను దొంగిలించారని ఆయన తెలిపారు.చోరీ చేసిన బైకులను అమ్మకానికి పెట్టగా విచారణ జరిపిన పోలీసులు చాకచక్యంగా దొంగలను




పట్టుకొని గుట్టు విప్పారని ఆయన అన్నారు.

ఈ ఆపరేషన్ విజయవంతం చేసిన ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్,ఎస్సై సంపత్ కుమార్, సిబ్బందిఅరుణ్,వీరాంజనేయులురమేష్,వేణు,కాశీబాబు, ఎస్.సత్యనారాయణ లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సిఐ అజయ్‌కుమార్,ఎస్సై సంపత్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలపాలి

### జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు ఏపీ పిటిడి డి ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి




**డిసెంబర్ 4 జనసముద్రం న్యూస్.**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ను నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా నూతన పునర విభజన లో భాగంగా నూతన మండలాలలో భాగంగా విభజన భాగంలో రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలపాలని తద్వారా తిరుపతి తిరుమల దేవస్థాన ఉద్యోగాలకు రైల్వే కోడూరు నియోజకవర్గ యువత అర్హులుగా అవకాశం పొందగలరని రైల్వే కోడూరు నియోజకవర్గ నిరుద్యోగ యువత టిటిడి ఉద్యోగాలు పొందే అవకాశం ఉన్నదని రైల్వే కోడూరు నియోజకవర్గం నిరుద్యోగ సమస్య తీరుతుందని

రైల్వే కోడూరు నుండి తిరుపతి పట్టణమునకు అర గంటలో చేరుకునే రైల్వే మార్గాలు, రోడ్డు రవాణా మార్గాలు అనుకూలంగా ఉన్నాయని అవకాశం కలదని అదే అన్నమయ్య జిల్లా అయితే మూడు గంటల సమయం పడుతుందని ఉంటుందని

రైల్వే కోడూరు నియోజకవర్గం యువత చాలామంది నిరుద్యోగ కొరతలో ఉన్నారని వీరందరూ తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన ఉద్యోగాలు పొందుటకు గొప్ప అవకాశం కల్పించే విధంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలి రైల్వే కోడూరు నుండి తిరుపతి పట్టణమునకు రైలు మార్గం బస్సు మార్గం సౌకర్యవంతంగా ఉన్నదని అదే రాయచోటికి వెళ్ళవలసి వస్తే చాలా ఇబ్బందులు పడి తిప్పలు పడుతున్నారని ఈ విషయాన్ని గుర్తించిన జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు, ఏ పి పి టి డిఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేక వినతి పత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి ప్రత్యేకంగా పంపిస్తున్నట్లు ఈ సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం యువత ఎంతో ఆనందంలో జె . డి.యు. ఎస్ జాతీయ అధ్యక్షులు, ఏపీ పిటిడి డిఇఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామిని పలువురు నిరుద్యోగ యువత ప్రత్యేకంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

## తాటియాకులగూడెం రామాలయం దగ్గర హనుమాన్ ఇరుముడి కార్యక్రమం

### ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ మరియు గురుస్వామి మామిళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమల్లి న్యూస్ డిసెంబరు 3**

ఏలూరుజిల్లాజీలుగుమిల్లి మండలం తాటియాకుల గూడెం గ్రామంలో హనుమాన్ ఇరుముడి కార్యక్రమం ఎంతో రంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పడి కార్యక్రమాన్ని కూడా ఎంతో చక్కగా నిర్వహించడం జరిగింది గ్రామస్తులు అన్న సమారాధనకార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు

## నేడు దాచేపల్లి లో జరిగే సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### డిసెంబర్ 26న జరిగే సీపిఐ పార్టీ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, నవంబర్ 3**




సిపిఐ ఎస్.కె చిన్న జాను సైదా పట్టణ కార్యదర్శి పిలుపు మేరకు నర్సరావుపేట పట్టణంలో బుధవారం సిపిఐ బరంపేట మహిళా సమైక్య శాఖ సమావేశం ఎస్.దేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ..
నేడు అనగా డిసెంబర్ 4వ తేదీన దాచేపల్లి లో సిపిఐ జనరల్ బాడి సమావేశం జరుగుతుందని ఆ సమావేశం జయప్రదం చేయాలన్నారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి. ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు అక్కినేని వనజ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తు కార్యక్రమం రూపొందించేందుకు అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవం జయప్రదం కోసం జరిగే సమావేశంలో సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, కాలిశాంతిని, సిహెచ్ నాగేశ్వరావు, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ.3.12 కోట్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 3 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను బుధవారం తెరిచి లెక్కించారు. గడిచిన 29 రోజులకు రూ. 3,12,30,225 /- బంగారం 392 గ్రాములు, వెండి 5. 659 కిలోలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.500 ( 4 నోట్లు) , రూ.2000 (12 నోట్లు) నోట్లతో పాటు 18 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల డీఈవో ఏఈఓలు,సూపరింటెండెంట్లు ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు తదితరులున్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది.



## బూత్ కన్వీనర్ ల సమావేశంలో పాల్గొన్న పంగులూరి అంజయ్య




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, డిసెంబర్ 3**

టీడీపీ రాష్ట్ర సెక్రటరీ మరియు డిసి-4 ఛైర్మన్ పంగులూరు అంజయ్య మాచవరం మండలం లోని పిన్నెల్లి గ్రామంలో బుధవారం జరిగిన బూత్ కన్వీనర్ల సమావేశంలో పాల్గొన్నారు.

## ముద్దుబిడ్డను కోల్పోయిన కన్న తండ్రి ఈ రే సమూయేలు



**జనసముద్రం న్యూస్,డిసెంబర్,తేది3**

అల్లూరిజిల్లాకొయ్యూరు మండలంబకు లూరు పంచాయతీ నెల్లి పూడి గ్రామం లో విషాద సంఘటన గుండెల్లో తీరని ఆవేదన తల్లీ తండ్రులకూ కూతురు బాగాచదివిఉన్నత స్థితికివెళ్లి ప్రయోజకురాలుగా చూడాలన్న పితరుల కోరిక ఆశ ఆవిరి అయ్యింది, గ్రామ ప్రజలు,బంధువులుకన్నీరు మున్నీరయ్యారు కుటుంబమునకుఈ గాయం తీరనిలోటు మాననిబాధఆవేదన, ఈరేమెర్సీ గ్రేస్ చిన్నవయస్సులోమరణంఈలోకంవిడిచివెళ్లినసందర్భంఎంతోమందిబాధవ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ దివాంగుల దినోత్సవ వేడుకలు.




**పుల్లల చెరువు,డిసెంబర్ 4 జనసముద్రం న్యూస్.**

మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని విద్యావనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకలను ఎంఈఓల ఆధ్వర్యంలో భవిత కేంద్రం ఐఈఆర్పీ రంజిత్ నిర్వహించారు.దివ్యంగ విద్యార్థులకు ఆటల పోటీలు,డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎంఈ వోలు మాట్లాడుతూ,
దివ్యంగా విద్యార్థుల హక్కులు,ప్రభుత్వ సదుపాయాలను వివరించారు.దివ్యంగ విద్యార్దుకు,వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాల గురించి వివరించారు.
దివ్యంగ విద్యార్థులను క్రమం తప్పకుండా భవిత కేంద్రానికిహాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.
ఉమ్మడివారం ఎంపీ యూపీఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రూపుల్ నాయక్ దివ్యంగా విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకుభోజనంఏర్పాటుచేశారు.
ఎంఆర్సిసిబ్బంది,డేటాఎంట్రీ ఆపరేటర్ సుబ్బారెడ్డి సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలోస్పెషల్ ఎడ్యుకేటర్స్ సోంల నాయక్,సిబ్బంది సత్యనారాయన,సుబ్బారెడ్డి,ఫిజియో తెరపిస్టుఅంకారావు పాల్గొన్నారు.

## పట్టు వదలని సంకల్పమే గెలుపు ?



- **పోలియోతో కాళ్లు పనిచేయకపోయినా జీవితాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు**
- **నల్లగొండు హరినాథ రెడ్డి నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం**

**జనసముద్రం న్యూస్,డిసెంబర్ 3,ఒంటిమిట్ట . :**

శరీరానికిఉన్నవైకల్యంమనసుబలహీనతగామారకూడదని తన జీవితంతో నిరూపించిన వ్యక్తి నల్లగొండు హరినాథ రెడ్డి. ఒంటిమిట్ట మండలం, పోలు
బుచ్చయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ఆయన ఒక పేద రైతు కుటుంబంలో జన్మించారు.
తండ్రి నరసింహారెడ్డి, తల్లి సుబ్బరత్నమ్మ కష్టపడి జీవించే సాధారణ రైతుకూలీలు. చిన్నతనంలోనే పోలియో బారిన పడి రెండు కాళ్లు పూర్తిగా పనిచేయని స్థితికి చేరుకున్న హరినాథ రెడ్డి జీవితం ఎన్నో సవాళ్లతో నిండిపోయింది. తల్లి తండ్రుల శ్రమ ఫలితంగా వచ్చిన కొద్ది ఆదాయంతోనే చదువు కొనసాగించాల్సి వచ్చినా, ఏనాడు కూడా నిరాశకు లోనుకాలేదు. "నేను బ్రతకాలి ఎదగాలి నా మీద నమ్మకం పెట్టుకున్నవారికి నిరూపించాలి"
అన్న దృఢసంకల్పంతో ముందుకు సాగారు. ఈ రోజు అదే హరినాథ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా వందలాది విద్యార్థులకు మార్గదర్శిగా, వేలాది వికలాంగులకుస్ఫూర్తిగా,సమాజంలోఒకఆశాకిరణంగా నిలిచారు. ప్రస్తుతం ఆయన ఒంటిమిట్ట మండలం పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో





ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇది ఒక వ్యక్తి చరిత్ర మాత్రమే కాదు లక్షల మందికి ప్రేరణనిచ్చే జీవన గాథగా మారింది.

**"చదువే నా బలం" - సవాళ్ల మధ్య సాగిన విద్యాభ్యాసం**

పోలియో ప్రభావంతో కాళ్లు పనిచేయకపోయినా, చదువు మాత్రం ఆగకూడదని చిన్న వయస్సులోనే నిర్ణయించుకున్నారు. పొలాల్లో పనిచేసే తల్లిదండ్రుల మధ్య పెరిగిన ఆయన, చదువు ద్వారానే తన భవిష్యత్తు మారుతుందని విశ్వసించారు. ప్రతిరోజూ అనేక శారీరక, మానసిక కష్టాలను ఎదుర్కొంటూ పాఠశాలకు వెళ్లారు. ఇతరుల సాయం, క్రచ్చీలు, కొన్నిసార్లు శ్రమతో కూడిన ప్రయాణం ఇవేవీ ఆయనను ఆపలేకపోయాయి. విద్యాభ్యాసంలో రాణిస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ఇది ఒక సాధారణ విజయం కాదు ప్రతి వికలాంగ విద్యార్థికి బలమైన దారి చూపే అసాధారణ విజయం.

**ఉపాధ్యాయ వృత్తిని సేవగా మార్చుకున్న గురువు**

ఉపాధ్యాయుడిగా నియమితులైన తర్వాత కూడా హరినాథ రెడ్డి తన బాధను, తాను ఎదుర్కొన్న ఇబ్బందులను మరచిపోకుండా తనలాంటి పిల్లలకు ధైర్యాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండాలని చైతన్యం కలిగించడం, వికలాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇవ్వడం,ఉపాధ్యాయ సంఘాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన దినచర్యలో భాగంగా మారింది. అందుకేగ్రామస్థులు,విద్యార్థులు,సహ ఉపాధ్యాయులు ఆయనను ఎంతో గౌరవంగా చూస్తున్నారు.

**"ఉత్తమ ఉపాధ్యాయుడి" అవార్డుతో గౌరవం**

హరినాథ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించిన ఆకేపాటి అమర్నాథరెడ్డి ఫౌండేషన్ ఆయనకు "ఉత్తమ ఉపాధ్యాయుడు" అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డు ఒక వ్యక్తికి పరిమితమైన గౌరవం కాకుండా, వందలాది వికలాంగుల్లో "మేమూ గెలవగలము" అనే నమ్మకాన్ని కలిగించిన గుర్తింపుగా మారింది.

**అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవానికి గొప్ప సందేశం**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు వికలాంగుల హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం గురించి ప్రపంచానికి చాటి చెప్పే రోజు. అయితే మాటలకన్నా, కార్యాచరణే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఆ సందేశమే హరినాథ రెడ్డి జీవితం. శరీరం పనిచేయకపోయినా మనసు బలంగా ఉంటే చాలు కాళ్లు లేకపోయినా కలలు ఆగవు సంకల్పం ఉంటే సమాజం కూడా అంగీకరిస్తుంది అనే సత్యానికి ఆయనే ప్రతిరూపం.

**యువతకు - విద్యార్థులకు - వికలాంగులకు ఓ పిలుపు**

ఈ రోజుల్లో చాలామంది చిన్న సమస్యలకే నిరాశకు లోనవుతున్నారు. కానీ హరినాథ రెడ్డి జీవితాన్ని చూడాలి. పేద రైతు కుటుంబంలో పుట్టి, పోలియో వంటి తీవ్రమైన వ్యాధిని ఎదుర్కొని కూడా ఆయన ఓడిపోలేదు. "నా కంటే ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న ఆయన గెలిచాడు మరి నేను ఎందుకు ఓడిపోవాలి?" అనేఆలోచన ప్రతి యువకుడిలో రావాలి. ఆ ఆలోచన వచ్చిన రోజున సమాజం మారుతుంది, దేశం బలపడుతుంది.

## ఐదోవ షెడ్యూల్ లో ఏజెన్సీ ప్రాంతాలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలే





- **పెసా గ్రామ సభలకు ఆయువు**
- **అధికారులు గ్రామసభ తీర్మానాలను అమలు చేయాలి**

**జనసముద్రం న్యూస్,డిసెంబర్, తేది 3**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ చింతూరు మండలం చట్టి గ్రామపంచాయతీ ది. 30.11.2025న పెసా కమిటీ ఉపాధ్యక్షులు తుర్రం. చిన్నముత్తయ్య అధ్యక్షతన జరిగిన పెసా గ్రామసభలో ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగింది. చట్టి గ్రామపంచాయతీలో ఉన్న రెండు గ్రామాలు పూర్తిగా ఏజెన్సీ ఐదోవ షెడ్యూల్ భూ ప్రాంతం ఏజెన్సీలో రాజ్యాంగం ద్వారా అమలవుతున్న చట్టాలు 1/59 1/70 పెసా చట్టాల ప్రకారం ఆదివాసి ప్రాంతాలలో గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతాలలో ఎటువంటి స్థిర ఆస్తులు మరియు గృహ సముదాయాలు ఉండకూడదనే విషయాన్ని 1/70 చట్టంలో స్పష్టంగా చెబుతుంది. అయినా సరే ఈమధ్య కాలంలో వలస గిరిజనేతర్లు ఏజెన్సీ ప్రాంతాలకు పోలవరం వంకతో అమాయకులైన మా ఆదివాసులను మభ్యపెట్టి నివాస, వ్యాపారాల కోసం స్థలాలను సేకరించడమే కాక ఏజెన్సీ ప్రాంతాలలో ఎటువంటి అర్హతలేని నాన్ ట్రైబల్స్ కు వారి పేరు మీద ఇంటి పన్నులు మరియు కరెంటు మీటర్లు మంజూరు చేయడం అనేది ఆదివాసి ప్రాంతాలలో రాజ్యాంగం కల్పించిన చట్టాలను ఉల్లంఘించి ఇంటి పన్నులు కరెంటు మీటర్లు నాన్ ట్రైబల్స్ పేర్లతో మంజూరు చేయడం చట్టరీత్యావ్యతిరేకం.కాబట్టి చట్టి గ్రామపంచాయతీలో ఇప్పటివరకు అర్హత లేనటువంటి నాన్ ట్రైబల్స్ కు మంజూరు చేసిన ఇంటి పన్నులు కరెంటు మీటర్లను తొలగించాలనిఇప్పటినుండిచట్టి గ్రామపంచాయతీలో నాన్ ట్రైబల్స్ కు ఇంటి పన్నులు గాని కరెంటు మీటర్లు గాని మంజూరు చేసే విషయంలో పూర్తిగా నిషేధిస్తూ, పెసా గ్రామసభ ద్వారా తీర్మానం చేయడం జరిగింది.అందరం చట్టాలకు లోబడి జీవించాలి కాబట్టి చట్ట ప్రకారమే ఏజెన్సీలో ఐదోవ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసులతో గిరిజనేతర్లు ఉన్నట్టుగా 1/59 ప్రకారం1970కి ముందు ఏజెన్సీ ప్రాంతాలలో వారికి సంబంధించిన స్థిర ఆస్తులు
గృహ సముదాయాలు వారి సొంతమే అనే విషయాన్నిచట్టపరంగానిరూపించుకోవలసిఉంటుందని చట్టమే చూచిస్తుంది. కాబట్టి ఆ రకమైన నిరూపణ గ్రామ సభ ద్వారా జరగాల్సిందేనని, రాజ్యాంగం ఐదోవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలకు కల్పించిన హక్కుచట్టాలకుచట్టపరమైనఉల్లంఘనలుజరగకూడదని పెసా గ్రామసభ ద్వారా గ్రామస్తులందరం తీసుకున్న నిర్ణయము. అలాగే మా గ్రామంలో ఉన్నటువంటి చంద్రవంక వాగు ఇసుక ఇప్పటివరకు అక్రమంగా వ్యాపారాలకు మరియు వేరే ప్రాంతాలకు తరలించబడ్డ విషయం తెలిసిందే, 1/70 చట్ట ప్రకారం సహజ సిద్ధమైన అటవీ సంపద పూర్తిగా ఆదివాసుల హక్కు కాబట్టి ఇప్పటినుండి మా గ్రామ పంచాయతీపరిధిలో స్థానిక ఆదివాసుల అవసరాలకు తప్ప ఎటువంటి వ్యాపారాలకు గాని వేరే
ప్రాంతాలకు గాని ఇవ్వబోవు అనే విషయాన్ని కూడాగ్రామస్తులందరి సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది.
పెసా గ్రామసభ ద్వారా జరిగిన తీర్మానాలను చింతూరు ఐటీడీఏ గ్రీవెన్స్ లో ప్రాజెక్ట్ అధికారికి మరియు సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. గ్రామ సభ ద్వారా జరిగిన తీర్మానాలను ఉల్లంఘించి న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పెసా కార్యదర్శి పొడియం. రామకృష్ణ, సర్పంచ్ రవ్వ.భద్రమ్మ ఉప సర్పంచ్ తుర్రం. రాముడు మాజీ సర్పంచ్ తుర్రం. రామయ్య గ్రామస్తులు తుర్రం.చంద్రయ్య తుర్రం. రాజయ్య ప్రసాద్ రవ్వ. రాజయ్య మోసం. రాజయ్య తుర్రం. అశోక్ సవలం. రాజు తుర్రం. వెంకటరామయ్య తుర్రం. నీలయ్య తుర్రం. సీతారామయ్య తుర్రం. వీర్రాజు సోడి. నాగరాజు గ్రామస్తులందరు పాల్గొనడం జరిగింది.

## లాభసాటి పంటల సాగు వైపు రైతాంగం పయణించాలి: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, డిసెంబర్ 3**

లాభసాటిపంటలుసాగువైపురైతాంగంపయణించాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి రైతులకు సూచించారు.
బుధవారం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం, గోలి గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగావ్యవసాయ,పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసినస్టాల్స్‌ను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, అధునాతన సాంకేతికతకు పెద్దపేట వేస్తుందని ఉద్ఘాటించారు.ప్రభుత్వంఅందిస్తున్న ప్రతి సంక్షేమాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.
నూతనవ్యవసాయ పద్ధతులపై రైతులు ఎప్పటికప్పుడు అవగాహనపర్చుకోవాలని సూచించారు. పంటలకు గిట్టుబాటు ధర, యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఖరీఫ్





సీజన్ కు ముందుగానే అన్నదాత సుఖీభవ నగదు అందించి, రైతన్నలను ఆదుకుంటున్నామన్నారు. "రైతన్నామీకోసం"కార్యక్రమంద్వారానియోజకవర్గంలోని రైతు స్థితిగతులను వారం రోజులు పాటు క్షుణ్ణంగా అధ్యాయనం చేసి, నివేదికను ప్రభుత్వానికి




అందజేశామన్నారు. పొలంలో క్రిమి సంహారక రసాయన వాడకం తగ్గించి.., ప్రకృతి వ్యవసాయం వైపు రైతు దృష్టిని మరలించాలని కోరారు. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.
సహజ సిద్ధంగా పండించిన పంటలకు ప్రపంచ విపణిలో అత్యధిక ధర పలుకుతుందని వెల్లడించారు. ప్రయోగాత్మక వ్యవసాయంతోనే రైతు చేసే సాగులో ప్రగతి కనిపిస్తోందని వివరించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.